# ప్రథనం కార్యక్రంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి





కంగ్టి జన సముద్రం న్యూస్
డిసెంబర్ 10 సంగారెడ్డి జిల్లా:
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి గ్రామ అప్పుడు సురేష్ మేనకోడలు పెళ్లి ప్రథనంవేడుకలో. పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు ముందుగా సురేష్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.
కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి కి సన్మానం చేశారు. వారితో నాయకులు.రాహుల్ రెడ్డి. మారుతి రెడ్డి. సురేష్. బాలాజీ. బాబురావు. కిష్టారెడ్డి. శ్రీనివాస్. విఠల్ రెడ్డి గోవింద్ రెడ్డి .నాయకులు తదితరులు పాల్గొన్నారు.
అక్కడినుంచి కంగ్టి మండల భీంరా గ్రామ అప్పుడు నారాయణ్ గౌడ్ కూతురి పెళ్లి ప్రథనం వేడుకలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు ముందుగా నారాయణ్ గౌడ్ కుటుంబ సభ్యులు వచ్చిన అతిథి కి శాలువ కప్పి సన్మానం చేశారు. వారితో నాయకులు.రాహుల్ రెడ్డి.బాబు. బసప్ప. కాశి పటేల్ .బాబురావు.తుకారాం .నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి జరగనున్న శాసనసభ్యుల ఓరియంటేషన్ సెషన్ను బహిష్కరించనున్న భారత రాష్ట్ర సమితి. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 10 జనసముద్రం న్యూస్
శాసనసభ ప్రారంభానికి ముందే మా హక్కులకు భంగం కలిగేలా స్పీకర్ వ్యవహరించారు..
మొదటి రోజే మమ్మల్ని లోపలికి రాకుండా పోలీసులతో అరెస్టు చేయించారు..ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా సమస్యలను ఎత్తిచూపేందుకు నిరసన తెలిపితే అరెస్టు చేశారు.. మా పార్టీ శాసనసభ్యుల అక్రమ పార్టీ ఫిరాయింపుల పైన నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారు..గత శాసనసభ సమావేశాల్లోనూ మా పార్టీ సభ్యుల గొంతు నొక్కేల వ్యవహరించారు..మాకు అవకాశం ఇవ్వకుండా స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించారు..మా శాసన సభ్యుల్లో అతి తక్కువ మంది మాత్రమే కొత్త శాసనసభ్యులు ఉన్నారు..
ఏకపక్షంగా వ్యవహరిస్తున్న స్పీకర్ వ్యవహార శైలికి నిరసనగా రేపటి నుంచి జరగనున్న ఓరియంటేషన్ సెషన్ను బహిష్కరిస్తున్నాము..
ఇప్పటికైనా స్పీకర్ పార్టీలకు అతీతంగా ఎలాంటి వివక్ష లేకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము..

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్ అబ్బసాని



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.10)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ పట్టణలోని ప్రస్తుతంగా ఉన్న బస్ స్టాప్ ని డిపో గా మార్చుటకు,అలాగే గురుకుల కళాశాల ని కేజీ టు పీజీ గా చేయాలనీ మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుళ్ళ శ్రీధర్ బాబుకి వినతిపత్రం అందజేసిన ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్.హైదరాబాదు ప్రాంతానికి అత్యంత దగ్గరలో ఉన్న పట్టణం ఘట్కేసర్ ఉన్నది.హైదరాబాదులో పనిచేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు,సాఫ్ట్ వేర్,ఉద్యోగులు వేలాది మంది ఇక్కడ నుండి హైదరాబాద్ కి ప్రయాణం ప్రతిరోజు చేస్తుంటారు.రైల్వే స్టేషన్ సదుపాయం కూడా ఇక్కడే ఉన్నది.ప్రస్తుతం ఉన్న బస్టాపు విస్తరణ 1500 గజాలు,జిల్లా పరిషత్ బాల బాలికల పాఠశాల విస్తరణ 1 ఎకరంలో నిర్మించారు.ఈ పాఠశాలను గురుకులాల్లో కి మర్చి, దాని కేజీ టూ పీజీ చేసి ఘట్కేసర్ సమీపంలోని మేడిపల్లి,కీసర,మరియు బీబీనగర్ మండలంలోని ప్రజలకు ఉపయోగపడుతుంది.
ఈ గురుకులు ఆస్తులను కాపాడాలి.కబ్జాకి గురకాకుండా, గురుకులు కి పూర్వ వైభవం తేవాలని,మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మలిపేది సుదీర్ రెడ్డి,మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజరేష్ యాదవ్,డీసీసీ మేడ్చల్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,బి బ్లాక్ అద్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్,మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచందర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,

# మాచర్లలో వివాదానికి గురవుతున్న ఎస్కేబిఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్




జనసముద్రంన్యూస్, డిసెంబర్ 10, మాచర్ల.
మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కి అప్పగించటం జరిగింది.
అయితే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ పై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం మొదలైంది.
అంతేకాక వాకర్స్ అసోసియేషన్ లో ఆధిపత్యపోరు కూడా మొదలైందని చెప్పవచ్చు.
ఇటీవల ఫ్లెక్సీలు చించివేత.. కూడా జరిగినట్లు సమాచారం.. అదేవిధంగా గ్రౌండ్ అభివృద్ధి పేరుతో కొన్నేళ్లుగా అసోసియేషన్ పెద్ద ఎత్తున వసూళ్లు చేసినట్లు ప్రజల్లో చర్చ జరుగుతోంది.

# ఐటిఐ మహిళా కళాశాల భవనం ప్రారంభోత్సవం

## - ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (డిసెంబర్.10)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మునిసిపాలిటీ కొండాపూర్ లో 7కోట్ల 94 లక్షల నిధులతో నూతనంగా ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐటిఐ మహిళ కళాశాల భావనాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఐటి మినిస్టర్ దుద్దిల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జిల్లా కలెక్టర్ గౌతమ్,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి పిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి,డిసిసి జిల్లా అధ్యక్షుడు శ్రీహరివర్ధన్ రెడ్డి,మాజీ జిల్లా పరిషద్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రరెడ్డి,అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,ఆర్డిఓ సైదులు,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.ఈ సంధర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీలో పేద మహిళ ఐటిఐ కళాశాల భావన ప్రారబోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.
పేద పిల్లలకు హిందూస్తాన్ ఆరోనాటికెల్ లిమిటెడ్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ 7కోట్ల 94 లక్షల నిధులతో నిర్మించిన ఐటిఐ భవనం ఈ రోజు ప్రారంభం అయింది,అని కావున పేద మధ్య తరగతి ప్రజలు ఈ కళాశాల సద్వినియోగం చేసుకోవాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లో మూడెకరాల విస్తీర్ణంలో రెండంతస్తుల భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించారు.హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ ఏ ఎల్) సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ. 7 కోట్లతో ఐటీఐ భవనాన్ని





నిర్మించింది.ఐదు కోర్సులు పదో తరగతి పూర్తి చేసి ఉన్నత విద్య అభ్యసించలేని వారికి ఐటీఐ విద్య చక్కని అవకాశం.ఇందులో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు అప్రెంటిస్ పూర్తి చేస్తే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో టెక్నీషియన్లుగా అవకాశాన్ని పొందుతారు.కొండాపూర్లో కేవలం బాలికల కోసం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.బాలికల కోసం ఎలక్ట్రీషియన్,ఎలక్ట్రానిక్,మెకానిక్,ఫ్యాషన్ డిజైనింగ్ టెక్నాలజీ,కంప్యూటర్ ఎయిడెడ్ ఎంబ్రాయిడరీ డిజైనింగ్,కోప(కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అప్లికేషన్స్ ) లాంటి ఐదు కోర్సులను అందించనున్నారు.ఒక్కో కోర్సులో 40 మంది చొప్పున విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తారు.ఈ నూతన భవనంలో అత్యాధునిక సౌకర్యాలతో కంప్యూటర్ ల్యాబ్ బాలికల కోసం హాస్టల్ సైతం ఏర్పాటు చేశారు.ఎన్నో ఏళ్లుగా ఐటీఐ కళాశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల కల ఈరోజు సాకారం అయింది.ఐటీఐ కళాశాల రావడం సంతోషదాయకం అని ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఐటీఐ బాలికల కళాశాల రావడం చాలా సంతోషంగా ఉంది.పేద విద్యార్థులు ఐటీఐ విద్య అభ్యసించి జీవితంలో స్థిరపడేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ముఖ్యంగా బాలికల కోసం ఐదు కోర్సులను అందించడం,ప్రత్యేకంగా ఫ్యాషన్ డిజైనింగ్, ఎంబ్రాయిడరీ లాంటి కోర్సులను అందించడం బాగుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్వోలు,డిప్యూటీఎమ్మార్వోలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ముత్యాలు యాదవ్,వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి,మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్,కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి,కొమ్మగోని రమాదేవి మహిపాల్గౌడ్,బండారుఆంజనేయులుగౌడ్,కొమ్మిడి అనురాధ రాఘవ రెడ్డి,సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు,చిలుగురి హేమలత గోపాల్ రెడ్డి,బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్,బేతల నర్సింగ్ రావు,కూతడి రవీందర్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు నాగరాజు,డిసిసి కార్యదర్శిఆంజనేయులు,యూత్కాంగ్రెస్ మునిసిపల్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు శివప్రదీప్ రెడ్డి,సాయి చరణ్,రఫీ ఉద్దీన్,కార్తిక్ యాదవ్,సగ్గు అరుణ,,శ్రీనివాస్ అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షన్ అసోసియేషన్ భవనం నందు జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

జనసముద్రంన్యూస్, మాచర్ల,
డిసెంబర్ 10, పల్నాడు జిల్లా.
డిసెంబర్ 10వ తేదీన అనగా మంగళవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షన్ అసోసియేషన్ భవనం నందు దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ ఈ సమాజంలో మనిషి మనిషిలా బతకడానికి కొన్ని హక్కులు కావాలి. నీ హక్కులు నువ్వు తెలుసుకో స్వేచ్ఛగా జీవించడం నేర్చుకో అనే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మాట్లాడే హక్కు, జీవించే హక్కు, భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ లో ఈ భారత దేశంలో ప్రతి వ్యక్తి జీవించడానికి కొన్ని హక్కులు కల్పించడం జరిగింది. హక్కుల్లో భాగంగా ఆర్టికల్ 21 లో జీవించే హక్కు కల్పించడం జరిగింది.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్10వతారీఖున ఐక్యరాజ్యసమితిలో1948న సం. డిసెంబర్ 10న పత్రము ఇవ్వడం జరిగిందని అని అన్నారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు





పూలే, థామస్ వెయిట్ రాసిన మానవ హక్కులను పుస్తకాన్ని చదవటం కూడా జరిగింది ఈ యొక్క భారతదేశంలో ప్రతి ప్రతి ఒక్కళ్ళు వాళ్లకి స్వచ్ఛమైన హక్కులు ప్రాథమిక హక్కులు ఉండాలని అని అన్నారు. మానవ హక్కుల కమిషనర్ ప్రతి ఒక్కరి సమస్యలను పెండింగ్ లో ఉన్నా పూర్తి చేయాలని కోరారు. డప్పు మరియు జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ సమాజంలో ప్రతి వ్యక్తి ప్రతి వ్యక్తికి సమానమైన హక్కులు కావాలి. అదేవిధంగా భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ప్రజలకు ప్రాథమిక హక్కులు, సమానమైన హక్కులు ఇచ్చిన రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రామారావు, కుక్కమూడి జాన్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 10. పల్నాడు జిల్లా.
నరసరావుపేట మండల గ్రామాలలో ప్రభుత్వం బిగించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు సిపిఐ జిందాబాద్, విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని అన్నారు. విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలు నడ్డి విరుస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా గ్రామాలలో పేద ప్రజలకు రెండు సెంట్లు, పట్టణాలలో మూడు సెంట్లు స్థలము ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామాలో బిగించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను తొలగించాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసినారు. తొలుత గ్రామంలో నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్,ఎఐటియుసి ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ , ధర్నా నిర్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలోజక్రం డేవిడ్, అంజిరెడ్డి, దీనమ్మ, కొండమ్మ శీతరామయ్య, అంజి, రాజా, లలిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో క్రిస్మస్ కానుక ఇవ్వనున్న కూటమి ప్రభుత్వం : మంత్రి డోలా



జనసముద్రంన్యూస్, ఏపీ, డిసెంబర్ 10.
ఏపీలో ఆరునెలల పాలన పూర్తి చేసుకుంటున్న కూటమి సర్కార్ క్రిస్మస్ కానుక ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా వివిధ మతాలకు అనుగుణంగా పండుగ వస్తువులను కానుకగా అందించేవారు. ఇప్పుడు మరోసారి రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలో ఎన్డీయే సర్కార్ అధికారంలోకి రావడంతో క్రిస్మస్ కానుక అందించనున్నట్లు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మంగళవారం ప్రకటించారు.